# ఎన్నికల వ్యయాన్ని పక్కాగా పర్యవేక్షిస్తున్నాం

- పటిష్టమైన యంత్రాగాన్ని ఏర్పాటు చేశాం
- కలెక్టర్ రవి నాయక్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 13 : శాసన సభ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల వ్యయాన్ని పక్కాగా పర్యవేక్షించేందుకుగానూ పటిష్టమైన యంత్రాగాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ జి. రవినాయక్ శుక్రవారం తెలిపారు. ఎవరైనా ఓటర్లకు నగదు, వస్తు రూపేనా లంచం ఇవ్వ చూపడం, దాడి చేయడం, గాయపర్చడం ఓటు హక్కును విఘాతం కలిగేలా ప్రవర్తించడం వంటివి చేస్తే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు మానిటరింగ్ సెల్‌నెంబర్ 08542-241165 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకుని తగు చర్యలు తీసుకుంటాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా వ్యక్తి లంచం ఇవ్వడం, తీసుకోవడం దాడి చేయడం, గాయపర్చడం, ఓటర్లను భయాభ్రాంతులకు గురి చేయడం వంటివి చేస్తే ఐపీసీ 171బీ, 171సీ చట్టం ప్రకారం నేరమన్నారు.

### అక్రమాలను తమ దృష్టికి తీసుకురావాలి

ఓటర్ల దగ్గరకి వచ్చి ఎవరైనా అక్రమాలు చేసేందుకు పాల్పడితే ఓటరు, ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. సోషల్ మిడియా ద్వారా కూడా సరైన సాక్షాదారాలను సేకరించి తమకు నివేధించాలని సూచించారు. ఇలాంటి అక్రమాలపై కేంద్రస్థాయి అవగాహన బృందాలు ఫ్లయింగ్ స్క్వాడ్లకు సమాచారం అందిస్తే తక్షణమే స్పందించి సదరు ప్రదేశానికి వెళ్లి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ల వాహనాలకు సీసీ టీవీలతోపాటు వెబ్‌క్యాంలను వీడియో కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఇలాంటి అక్రమాలను ఎప్పటికప్పుడు ఫ్లయింగ్ స్క్వాడ్లు, వీడియో కెమెరాలను సీసీ టీవీల ద్వారా రికార్డు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



మీడియా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ రవినాయక్

### ఎన్నికల ప్రచారంలో మీడియా కేంద్రం కీలకం

ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని ప్రజలకు అందించడంలో మీడియ కేంద్రం ఎంతో ప్రముఖ్యతను తెలియజేస్తుందని కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తులో ఎన్నికల మీడియా కేంద్రాన్ని, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా కమిటీల కార్యకలాపాలను కలెక్టర్ రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఎన్నికలను సాజావుగా నిర్వహించేందుకు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. మీడియా ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు ఎన్నికల సమాచారాన్ని పత్రికలు, ఎలక్ట్రానిక్స్ మీడియా ద్వారా తెలియజేసేందుకు మీడియా కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కోసం చేసే ఏర్పాట్లతో పాటు ఎన్నికలకు జరిగే విషయాలను అదేవిధంగా కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమాలను మీడియా కేంద్రం ద్వారా తెలుసుకోవచ్చొన్నారు. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీలు ఎలక్ట్రానిక్ మీడియా, ఫ్రింట్ మీడియాలతో వచ్చే ప్రకటనల ముందస్తు అనుమతి కోసం ఎంసీఎంసీ ద్వారా అనుమతులను పొందవచ్చన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే మెసేజ్‌లు వాటి ఆడిటింగ్‌కు మీడియా సెంటర్ పనికొస్తుందని, మీడియా కేంద్రంలో అసవరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మరేమైన సౌకర్యాలు అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు. మీడియా ప్రతినిధులు మీడియా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నామినేషన్ల మొదలుకొని, మెటీరియాల్ డిస్ట్రిబ్యూషన్ ఇంకా ఇతర కార్యక్రమాలను బయట నుంచి కవర్ చేసినప్పటికీ జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాలు మీడియా కేంద్రం నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కేవీవీ రవి కుమార్, సమాచారా శాఖ సహయ సంచాలకులు వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇశ్రా నాయక్, మీడియా సర్టిఫికేషన్ మానిటిరింగ్ కమిటీ సభ్యుడు నారాయణ అధికారులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సకల సౌకర్యాలుండాలి

- కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 13 : పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విషయమై తాసీల్దార్లు వారి పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీసీ ద్వారా ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ రెండో విడుతలో భాగంగా ఆయా ఫారాలపై వచ్చిన అభ్యంతరాలు ఫిర్యాదులను ఈనెల 31వ తేదీలోగా పరిష్కరించాలన్నారు. ఫొటో ఓటరు గుర్తింపు కార్డులను త్వరితగతిన డౌన్‌లోడ్ చేయడంతోపాటు నూతన ఓటరుగా నమోదైన వారికి పంపిణీ చేసే విధంగా తాసీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం జిల్లాలోని కొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తానని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల రిటర్నింగ్ అధికారి రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, మహబూబ్‌నగర్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అనీల్‌కుమార్, దేవరకద్ర రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

## మైనార్టీ యువతకు డీఎస్సీలో ఉచిత శిక్షణ

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 13 : రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్, మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ కోసం ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎంకే రవీంద్రనాథ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 16వ తేదీలోగా కలెక్టరేట్‌లో దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు 7993357089ను సంప్రందించాలని కోరారు.

बैंक ऑफ़ बड़ौदा
బ్యాంక్ ఆఫ్ బరోడా
మహబూబ్‌నగర్ మెయిన్ బ్రాంచ్, 2-2-2/B, సూర్యా హాస్పిటల్ బిల్డింగ్, తెలంగాణ x రోడ్, మహబూబ్‌నగర్-509001.
ఫోన్: 08542-241214, 241419
ఇ-మెయిల్: mahabu@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడే అనుబంధం IV ప్రకారం)**

దిగువ సంతకందారు **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **రుణగ్రహీత: శ్రీ మాణిక్యం రవికుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీ మాణిక్యం లక్ష్మీకాంత్ (హామీదారు)** వారికి **09-03-2023 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 17.11.2022 **నాటికి రూ.20,27,299.63 (ఇరవై లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల తొంబై తొమ్మిది రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు కాంట్రాక్చువల్ రేట్ వంతున దానిపై తదుపరి వడ్డీ+వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో సహా తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **07 అక్టోబర్, 2023న స్వాధీనం (లాంఛనప్రాయ) చేసుకున్నారని** రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని మరియు సదరు ఆస్తి/ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ.20,27,299.63 (ఇరవై లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల తొంబై తొమ్మిది రూపాయల అరవై మూడు పైసలు మాత్రమే)** మరియు చెల్లింపు తేదీ వరకు కాంట్రాక్చువల్ రేట్ వంతున దానిపై తదుపరి వడ్డీ+వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో కలిపి సదరు మొత్తం కొరకు బ్యాంక్ ఆఫ్ బరోడా, చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకునేందుకు అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

శ్రీ మాణిక్యం రవికుమార్‌కు చెందిన తెలంగాణ-509001, మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ మండలం, అమిస్తాపూర్ గ్రామం, రాజీవ్ స్వగృహ వద్ద సారిక టౌన్‌షిప్ వద్దగల 266.66 చ.గజాల విస్తీర్ణం, H.No. 171, సర్వే నం.516 వద్ద గల ఆస్తి తనఖా మరియు SRO మహబూబ్‌నగర్ వద్ద డాక్యుమెంట్ నం. 22427, తేది: 13.12.2018 ప్రకారం కల్పించిన తనఖా. **సరిహద్దులు: ఉత్తరం:** పార్క్ ఏరియా, **దక్షిణం:** క్లాసిక్ సెమీ ఫెనిష్డ్ H.No. 170, **తూర్పు:** లేఅవుట్ సరిహద్దు గోడ, **పడమర:** 30 అడుగుల రోడ్.

**తేది: 07-10-2023**
**ప్రదేశం: మహబూబ్‌నగర్**
**సం/- చీఫ్ మేనేజర్/ అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా**

## రాష్ట్రస్థాయి టోర్నీలో పతకాలు సాధించాలి

- డీవైఎస్‌వో శ్రీనివాస్



అథ్లెటిక్స్ ఎంపికలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో శ్రీనివాస్

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 13 : రాష్ట్ర అథ్లెటిక్స్ టోర్నీలో పతకాలు సాధించాలని డీవైఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. సూర్యపేట జిల్లాలో ఈనెల 25, 26వ తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ టోర్నీలో పాల్గొనే జిల్లా అండర్-14, 16, 18, 20 బాల, బాలికల జట్ల ఎంపికలను శుక్రవారం స్థానిక స్టేడియం మైదానంలో నిర్వహించారు. ఎంపికలను డీవైఎస్‌వో శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే క్రీడ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ట్రైజరర్ ఆనంద్‌కుమార్, కోచ్ సునీల్, పీఈటీలు పాల్గొన్నారు.

### ఆలిండియా సర్వీసెస్ కబడ్డీ పోటీలకు ఎంపిక

మహబూబ్‌నగర్ టౌన్, అక్టోబర్ 13 : ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియంలో ఈనెల 16 నుంచి 20 వరకు జరగనున్న ఆల్‌ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి కబడ్డీ టోర్నీలో తెలంగాణ పురుషుల జట్టుకు మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాయమ ఉపాధ్యాయుడు జగన్‌మోహన్ గౌడ్ ఎంపికయ్యారు. జాతీయస్థాయి కబడ్డీ టోర్నీకి ఎంపికావడంపై జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్, నిరంజన్‌రావు, శ్రీనివాసులుగౌడ్, వడెన్న, రమేశ్‌బాబు, పరుశరాం, రాజవర్దన్ అభినందించారు. టోర్నీలో ప్రతిభచాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాక్షించారు. జగన్‌మోహన్‌గౌడ్ జడ్చర్ల మండలం అలూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

### కేసు నమోదు

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 13 : అడ్డాకుల గ్రామానికి చెందిన సద్దాం హుస్సేన్ మైనర్ బాలికను వేధిస్తున్నాడని కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. గ్రామ శివారులో ఉండే ఓ గెస్ట్‌హౌజ్‌లో కాపలదారుడిగా పనిచేసే వ్యక్తి అక్కడే నివాసం ఉంటున్నారు. అయితే అతని కూతురు అడ్డాకులలో 8వ తరగతి చదువుతుంది. ఆ బాలిక పాఠశాల ముగిసిన తర్వాత ప్రతి రోజు నడుకుంటూ, లేదా ఆటోలో వెళ్లేది. అడ్డాకులలో ఆటోకోసం వేచి చూస్తుండగా అడ్డాకులకు చెందిన సద్దాం హుస్సేన్ అక్కడే దించుతానని మోటర్ బైక్‌పై ఎక్కించుకోని వెళ్లినట్లు తెలిపారు. మరుసటి రోజు కూడా ఆ సమయానికి అక్కడికి వెళ్లిన సద్దాం హుస్సేన్ ఆ బాలికకు లిఫ్ట్ ఇస్తానని చెప్పి మోటర్ సైకిల్ ఎక్కించుకోని వెళ్లాడు. కాగా ఆ బాలికను తీసుకోని రోడ్డుపై కాకుండా చెట్ల మధ్యలోకి వెళ్తుండగా చూసి ఆ బాలిక భయపడి కేకలు వేయగా, చుట్టపక్కల వారు వచ్చి అతని దేహశుద్ధి చేసి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. అయితే ఈవిషయంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సద్దాం హుస్సేన్‌పై నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

### అక్రమ మద్యం పట్టివేత

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 13 : చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామానికి చెందిన బాలస్వామి తన కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. ఈ సందర్భంగా చింతకుంట పోలీసులు అకస్మికంగా జరిపిన తనిఖీలో దుకాణంలో 32బీరు బాటిల్లు మద్యం దొరకడంతో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

### వ్యక్తికి రిమాండ్

కొత్తకోట, అక్టోబర్ 13 : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చావుకు కారణమైన లారీ డ్రైవర్‌కు ఆత్మకూర్ కోర్టు సివిల్ జడ్జి శిరీష జైలు శిక్ష విధించారు. 2014లో కొత్తకోట మండలం నాటవెల్లి ఎన్‌హెచ్ 44పై హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న బొలెరో వాహానాన్ని తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ షణ్ముగ లారీని అజాగ్రత్తగా నడపడంతో బొలెరో వాహానాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొనడంతో ఆత్మకూర్ మండలం జూరాల గ్రామానికి చెందిన ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. స్టేషన్ బెయిల్‌పై వచ్చిన లారీ డ్రైవర్ కోర్టుకు హాజరు కాకపోవడంతో అరెస్టు వారెంట్ జారీ చేశారు. దీంతో కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం నల్గొండ భువనగిరి వద్ద షణ్ముగను అరెస్టు చేసి ఆత్మకూర్ కోర్టులో శుక్రవారం హాజరు పర్చగా జూనియర్ సివిల్ జడ్జి శిరీష 14 రోజుల రిమాండ్ విధించగా మహబూబ్‌నగర్ జైల్‌కు తరలించారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**LAND FOR SALE**
★ C.C. కుంట మండలం, లాల్‌కోట మరియు నెల్లికొండి మధ్యలో నెల్లికొండి శివార్, 100 ft BT Road (Bus Road) కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లొకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : 9440075532.
NT-MBNR

**PLOT FOR SALE**
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్దుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**WANTED**
★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

**WANTED**
★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899
NT-MBNR

**WANTED**
★Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794